# 'మోహావేశం'

తాడేపల్లి భాగ్యలక్ష్మీ మాధవ్



''కౌసల్యకంటే మిన్నగా, అపురూపంగా, అతిగారాబంగా, తన బిడ్డ భరతుని కంటే ఎక్కువ మక్కువతో శ్రీరామ చంద్రుని పెంచసాగింది కైకేయి. ఆకాశంలోని చంద్రుని చూచి... ఆ చంద్రుని తనకు తెచ్చి ఇస్తే కానీ అన్నం తినని మొండికేసిన చిన్నారి రామునికి, అద్దంలో చంద్రుని చూపి మరిపించి గోరు ముద్దలు తినిపించిన ప్రేమమూర్తి కైకేయి.''

"ఆమె శ్రీరాముని యడల చూపే ప్రేమ, వాత్సల్యం అందరికీ ఆనందం కలగటమే కాకుండా ఆశ్చర్యాన్ని కూడా కలిగించేదని."

"కౌసల్య తన సవతి అయిన కైకేయి రాముని మీదే చూపే ఆదరాభిమానాలకు ఎంతో సంతోషపడి ఆతని పెంపకభారం నిర్భయంగా ఆమెకే వదిలేసింది. అందుకే శ్రీరాముడు కైకేయి ముద్దు బిడ్డడయ్యాడు."

"కాల చక్రం గిర్రున తిరుగుతోంది."

"రామలక్ష్మణ, భరత, శత్రుఘ్నులు అన్ని విద్యలలో ఆరితేరారు."

"వారి అందచందాలు చూడటానికి రెండు కళ్ళూ చాలవు."

"నీలి మేఘఛాయతో... వింత అందంతో మెరిసిన శ్రీరాముని 'నీల మేఘశ్యాముడు' అని పిలవటం పరిపాటి అయిపోయింది."

"వచ్చని ఛాయతో.. చూపరుల కంటికి నదరుగా కని పించే సౌమిత్రిని చూస్తే తప్పకుండా దృష్టిదోషం తగిలి తీరుతుంది."

"అతి నాజూకుగా, ఆడపిల్లలా ఉండే భరతుని కను ముక్కు తీరు చూస్తే... అబ్బ! ఆడపిల్ల అయితేనా!... అని అనిపించక మానదు."

"తీక్షణమైన చూపుతో... ధీరత్వం ఉట్టిపడే శత్రుఘ్నుని చూసిన వారికి... వారికి తెలియకుండానే ఒళ్ళు జల్లు మంటుంది."

వైవిధ్యం గల వారి విభిన్న రూపాలూ, వారి ఐకమత్యం చూసుకుని... దశరథ మహారాజు, కౌసల్య, సుమిత్ర,

కైకేయి మురిసి పోని క్షణం లేదు."

"బిడ్డలే కలగరనే నిరాశతో ఉన్న తనకు భగవంతుని దయవలన అపురూపమైన బాలురు జన్మించారు. ఇంక తనకేం కావాలి? తనెంత అదృష్టవంతుడు! తనేకాదు! అయోధ్యావాసులెంత ధన్యులు!"

"రెండు చేతులెత్తి తన కులదైవమైన సూర్యభగవానునికి నమస్కరించాడు దశరథ మహారాజు."

★ ★★ ★★ ★★ ★

"నిండు సభలో కొలువు తీరిన దశరథ మహారాజు మహర్షి వశిష్టునితో శ్రీరాముని పట్టాభిషేకం గురించి ముచ్చటి స్తున్నారు. ఇంతలో విశ్వామిత్ర మహర్షి సభలోకి అడుగు పెట్టాడు. అందరూ గౌరవ పురస్కా రంగా లేచి నుల్చున్నారు. దశరథుడు ఎదురేగి నమస్కరించి ఆహ్వానించి సుఖాశీనులను చేసాడు."

"యశస్వీభవ! దీవించి ఆశీనులయ్యారు. రాజర్షి."

"మహానుభావా! తమ రాకకి కారణం..."

"దశరథుని మాట పూర్తి కాకుండానే... అడిగారు రాజర్షి... చిరంజీవులెక్కడ! అని."

"ఎందుకో దశరథుని మనసు కీడు శంకిం చింది.

"ఉద్యానవనంలో విలువిద్య సాధన చేస్తున్నారు స్వామీ!"

"అలాగా... నీతో నాకే పని కావలసి వచ్చాను రాజా!"

"శలవీయండి విశ్వామిత్ర మహర్షీ! వినయంగా రెండు చేతులూ జోడించాడు దశరథుడు."

"ఒక్కసారి సభ అంతా పరికించారు విశ్వామిత్ర మహర్షి."

అందరూ ఆయన వంకే ఆత్రంగా చూస్తు న్నారు.

"నేను చేసే యజ్ఞాన్ని 'మారీచ, సుభాహులనే రాక్ష సులు ప్రతిరోజూ విఘ్నం కలిగిస్తున్నారు. యజ్ఞవాటికలో మాంస ఖండాలు పడవేయటం నేయితో చేయ వలసిన హోమాన్ని రక్తంతో తడపటం... గంజి అన్నం మెతుకులు వాటిక అంతా జిమ్మటం... ఇలా వారి ఇష్టమొచ్చినట్లు చిన్నా భిన్నం చేస్తున్నారు. అందుకే ఆ యజ్ఞం నిర్విఘ్నంగా సాగటానికి నీ సహాయం కోరి వచ్చాను."

"అంతకంటేనా? ఈ నిముషమే సర్వసైన్యంతో బయలు దేరి వారిని సంహరిస్తాను... పదండి స్వామీ!"

"విశ్వామిత్రుడు పక్కున నవ్వాడు."

"అందరూ తెల్లబోయారు."

"నువ్వు కాదు మహారాజా! అది నీవల్ల అయే పని కాదు! అది ఒక్క రామభద్రుడికే సాధ్యం! అందుకే రామచంద్రుని నాతో పంపించు!..."

"దశరథుని ముఖం పాలిపోయింది."

సభలోని వారంతా తెల్లమొఖాలేశారు.

"ముక్కుపచ్చలారని పసి బాలురే! నేర్చుకునే విలువిద్య కూడా... ఆటలాగానే... భావించే చిరం జీవులే! వారా! మారీచ, సుభాహులను చంపేది? ప్రతి వారి మనసులో ఇదే ప్రశ్న."

## ఘై జాతీయ సమైక్యత



సూపర్ హిట్ చిత్ర నిర్మాత, దర్శకుడు సుభాష్‌ఘై జాతీయ సమైక్యతపై 'ప్యార్‌కి గంగా బహే' పేరిట టివి సీరియల్ తీస్తున్నాడు. ఇందులో అనిల్‌కపూర్, జాకీ ష్రాఫ్, సల్మాన్‌ఖాన్, అమీర్‌ఖాన్, గోవిందలతో పాటు కొందరు దక్షిణాది నటీనటులు కూడా పనిచేస్తున్నారు.

"విశ్వామిత్రుడంటేనే అగ్నికి ప్రతిరూపం... పరమ కోపిష్టి... తను కనక ఇపుడు పిల్లవాడిని పంపనంటే ఏ శపిస్తాడో... అయినా..."

"మహర్షీ! పసిబాలుర వలన ఏమవుతుంది? గట్టిగా విల్లు సంధించటమే తెలియని వయసు. అందుకే నేను వచ్చి ఆ రాక్షసులను సంహరిస్తాను... బెదురుతూనే అన్నాడు దశరథుడు."

"ఓ పిచ్చిరాజా! నీ రాముని గురించి నీకంటే నాకే బాగా తెలుసు! అతను మాత్రమే నా యజ్ఞాన్ని రక్షించ కలవాడు..."

"అయినా... పాలుకారే ఆ పసి బాలుని రాక్షస సంహారానికి పంపమనటం న్యాయం కాదు.. మీ యజ్ఞం నిర్విఘ్నంగా..."

ఆయన మాట పూర్తి కాకుండానే విశ్వామిత్రుడు చిరుమని లేచాడు కోపంతో.

"చూడు! మహారాజా! మీ సూర్య వంశపు రాజు లలో ఆడి తప్పినవాడు ఇంత వరకూ లేడు. ఆ ప్రతిష్ట నీకే దక్కనీ... నేనస్తాను... మండి పడుతున్న ఆయనని చూచి సభలోని వారంతా గజగజ లాడారు."

ఇంతలో వశిష్టుడు కలిపించుకున్నాడు.

"ఆగండి! రాజర్షీ! ఆగండి..."

"చూడు! మహారాజా! విశ్వామిత్రునితో నీ బిడ్డను పంపితే నీకు కీర్తి ప్రతిష్టలే కాదు... ఎనలేని మేలు జరుగుతుంది. భయపడక నీ ముద్దు బిడ్డని విశ్వామిత్రుని చేతిలో పెట్టు..."

"దశరథుడు ఇంకేమి అనలేక తన బిడ్డల్ని సభలోకి పిలిపించాడు."

"మచ్చలేని చంద్రబింబంలాంటి ముఖంతో... వయసుకి మించిన అవయవ సౌష్టవంతో, హుందాగా, తమ్ములు వెంటరాగా సభలోకి అడుగు పెట్టాడు శ్రీరాముడు."

"ఒక్కసారి వేయి చంద్రులు వెలిగినట్లయింది సభలో."

"ఎవరికి వారే తన్మయత్వంలో పడిపోయారు."

ముందుకు వచ్చి వినయంగా నమస్కరించిన రామ చంద్రుని లేవనెత్తి, అక్కున చేర్చుకున్నాడు విశ్వామిత్రుడు."

"వినయంగా చేతులు కట్టుకుని వరుసగా నిలుచున్న లక్ష్మణ, భరత, శత్రుఘ్నులను ఆదరంగా చూశాడు."

"తండ్రి విషణ్ణ వదనం చూడగానే రాముని కేమ యిందీ అర్థం కాలేదు."

నెమ్మదిగా జరిగినదంతా వివరించాడు వశిష్టుల వారు.

"ఓస్... అంతేనా! దానికి అంత దిగులెందుకు తండ్రీ! రాక్షసులను వధించి వెంటనే తిరిగి రామూ... లాలనగా తండ్రి మెడ పట్టుకుని ముఖం దాచుకున్నాడు రాముడు."

"బలవంతంగా దిగమింగుకుని రాముని ఆశీర్వ దించాడు."

"నేను కూడా వస్తానని సౌమిత్రి వెంట బడ్డాడు. రామలక్ష్మణులిద్దరనూ తీసుకుని అడవిలోకి వెళ్లి పోయాడు విశ్వామిత్రుడు."

"దశరథుడు సింహాసనంలోనే కుప్పకూలి పోయాడు.

వశిష్టులు ఓదార్చారు.

సభలోని వారందరి కళ్ళూ చమర్చాయి.

★ ★★ ★★ ★★ ★

"అతి సమర్థవంతంగా యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసా గించారు విశ్వామిత్ర మహర్షి, రామలక్ష్మణుల అండ దండలతో."

"తన తపశ్శక్తే కాకుండా... అసాధారణమైన అస్త్రాలను కూడా రామలక్ష్మణులకు సమర్పించాడు విశ్వామిత్రుడు."

"మిథిలా నగర రాజు అయిన జనక మహారాజు కుమార్తె 'జానకి' స్వయంవరం వేడుకకు రామ లక్ష్మణులను తీసికెళ్లి స్వయంవరంలో పాల్గొనమని ఆదేశించారు. తద్వారా రామ, లక్ష్మణ, భరత, శత్రు ఘ్నులకు కూడా ఒకే మండపంలో వివాహాలు జరిగిపోయాయి."

"సీత అందచందాలు చూచిన అందరినోటా అటు వంటి అపురూపం లావణ్యరాశి ఎక్కడా లేదని... నోళ్ళ పొగడసాగారు."

దశరథుని ఆనందానికి అంతులేదు.

"అయోధ్య నగరం స్వర్గలోకంలా అలంకరించ బడింది."

గూని మందర సంతోషం అంతా ఇంతా కాదు. తనవెంట అరణంగా పుట్టింటి నుంచి వచ్చిన దానికి కూడా రామచంద్రుడంటే ఎంత ఇష్టం! అది నీల మేఘశ్యాముని మోహన రూపంలోని మాయ అది. స్వచ్ఛ మైన ఆ కనుదోయి ఆకర్షణ అది. పదహారు సంవత్సరాలకే పూర్ణ పురుషుడైన ఆ ఆజాను బాహువు యొక్క శరీరాకృతిది. ఏది ఏమైనా నా రాముడు జన

ముద్దుబిడ్డ! కైక ప్రతి క్షణం రాముని తలచుకుని పొంగి పోతూనే వుంది.

అందరూ... ఆనంద డోలికల్లో ఊగిపోతున్నారు.

★ ★★ ★★ ★★ ★

మానవుడైనా, మహావీయుడైనా... విధి వ్రాతని తప్పించటం ఎవరి తరం?

అయోధ్యలోని సంబరాలు, సరదాలూ... చూసిన దేవతలకు కూడా తాము కూడా భూలోక వాసులై ఆ ఆనందాన్ని అనుభవిస్తే ఎంత బాగుండు! అనిపించింది క్షణకాలం...

కానీ...

"రాక్షస కృత్యాలతో ప్రతినిత్యం అష్టకష్టాలు పడుతున్న ఋషి పుంగవులను, భూలోక వాసులను రక్షించటానికి, దుష్ట శిక్షణార్థం, శిష్ట రక్షణార్థం, భూలోకంలో శ్రీ రాముడుగా అవతరించిన విష్ణుమూర్తి మాయకదా... అది..."

అది గ్రహించిన వెంటనే వారి కర్తవ్యం వారికి గుర్తు వచ్చింది. తామెంత పిచ్చివారు మానవులలాగే క్షణిక భోగాలకు క్షణకాలం చలించారు కదా!

వెనువెంటనే కర్తవ్య నిర్వహణ జరిగిపోయింది.

"స్వచ్ఛమైన 'మందర' మనసులో యోగమాయ ప్రవేశించింది... తద్వారా అన్నీ అరిష్టాలే.. అందరి మనసులూ విషపూరితాలే! అపురూపంగా కన్నబిడ్డ కంటే ఎక్కువగా పెంచి, రాముని పట్టాభిషేకం కళ్ళారా చూడాలని కలలు కన్న కైక రాక్షసిలా మారిపోయింది."

స్త్రీలోలుడైన దశరథుని ఎపుడో ఇస్తానన్న వరాలను అదను చూసి... అడిగి రాముని అడవికి పంపింది.

అనుక్షణం అన్నగారి అడుగు జాడల్లో నడిచే లక్ష్మణుడు కూడా... భార్యను తల్లితండ్రులనూ వదిలి అన్నగారితో పధ్నాలుగు సంవత్సరాలు వనవాసానికి బయలు దేరాడు.

"అయోధ్య దుఃఖ సముద్రంలో మునిగి పోయింది.

"తండ్రి ఆనతి ప్రకారం తల్లి కోర్కె ప్రకారం భార్య, తమ్మునితో వనవాసానికి బయలు దేరాడు రామ భద్రుడు నిర్వికారంగా. ఆయన ముఖంలో చెరగని చిరునవ్వు... అది ఆయనకి మాత్రమే తెలుసు

★ ★★ ★★ ★★ ★

"కాషాయాంబరధారులై... అయోధ్య వీధులలో నిర్వికారంగా నడిచి వెళ్ళిపోతున్న ఆ ముగ్గురినీ చూసి మూర్ఛపోయారు.

అయోధ్యలో స్మశాన వైరాగ్యం ఏర్పడింది.

ఒక్క వశిష్ఠ మహర్షి మాత్రం దశరథుని ఓదార్చారు... జగన్నాటకుని మాయలు ఆయనకు తెలుసు కనుక.

★ ★★ ★★ ★★ ★

"అడవిలో అడుగు పెట్టిన సీతారాములను చూడగానే ఋషి పుంగవులందరూ తన్మయులయి పోయారు. తమ పూర్వ పుణ్య ఫలితం వలనే ఆ దంపతులు తమతో నడటానికి అలా వనవాసం పేరిట అడవిలో అడుగు పెట్టారని ఆనందపడి పోయారు

★ ★★ ★★ ★★ ★

కామాంధుడైన రావణాసురుడు సీతాదేవిని మోహించి ఆమె నెత్తుకు పోయి తద్వారా మరణాన్ని కొని తెచ్చుకున్నాడు. రావణ మరణానంతరం, విభీషణునికి లంకా రాజ్యాన్ని అప్పగించి ఆయనకి పట్టాభిషేకం చేయించి అయోధ్యకి బయలు దేరాడు దశరథ రాముడు.

"మునులందరూ ఆయనను అనుసరించారు. మునులతో అడవి అంతా నిండి పోయింది. అందరి దృష్టీ శ్రీరాముని మీదే. కనురెప్ప వేయకుండా భర్తను చూస్తున్న ఆ ఋషులను చూసి జానకి ఎంతో భయపడింది. ఆమె మనసు కీడుని శంకించింది. భర్త వంక దీనంగా చూచింది."

కళ్ళతోనే ఆమెకి ధైర్యం చెప్పాడు రాముడు. సంవత్సర కాలం రావణాసురుని చెరలో బందీగా ఉన్నప్పుడు కూడా చలించని జానకి... ఇపుడెందుకు భయపడుతోంది?

"ఉన్నట్లుండి ఋషులందరూ రాముని చుట్టేశారు."

ప్రశ్నార్థకంగా... చూశాడు రాముడు.

అందరి ముఖాల్లో ఓర్చుకోలేని బాధ! కళ్ళల్లో తీరని కాంక్ష... శరీరాల్లో ఒణుకు...

"రామా!... అందరూ ఏక కంఠంతో పిలిచారు."

"సీతాదేవి భయంతో బిగిసిపోయింది."

"మా కోర్కె తీర్చవా..."

"మీ కోర్కె... అదేమిటి స్వామీ... రాక్షస సంహారం... అయిపోయింది కదా... మీరిక ప్రశాంతంగా తపస్సు చేసుకోండి! ఇంకేమయినా ఇబ్బంది కలిగితే... ఆయన మాట పూర్తి కానేలేదు..."

"అదికాదు... రామా!... మా తాపాన్ని నీవే తీర్చాలి... ఈ బాధ భరించలేము నీ అందచందాలకు, నీ రూపానికి మేము తన్మయులమై పోతున్నాము... మమ్మల్ని మీ వాళ్ళని చేసుకో! మా తాపం తీర్చు! అరమోడ్పు కన్నులతో తడబడుతూ మాట్లాడుతున్న వారిని చూసి చిరునవ్వు నవ్వాడు రామభద్రుడు."

"కామం, మోహం ఎంత బలవత్తరమైనవి!"

ఆడ, మగ కూడా తెలియని మోహంతో తన పొందు కోరే ఆ మహా ఋషులకి తప్పిన దారి తొలగించటం తన బాధ్యత."

"ఒక్కసారి అందరినీ పరికించాడు రామచంద్రుడు."

అందరూ రెప్ప వాల్చకుండా ఆ మోహన రూపునే చూస్తున్నారు.

"చూడండి! మహానుభావా! నేను ఈ జన్మలో ఏకపత్నీ వ్రతుడిని. కలలో కూడా పరాయి పొందు సహించలేను... అయినా... మీరు నా మీద మోహావేశంతో కోరారు కాబట్టి ఓ వరం ఇస్తున్నాను.. ద్వాపర యుగంలో నేను స్త్రీలోలుడిని... అపుడు తప్పకుండా.. మీరందరూ... నా సఖలవుదురు గాని... అప్పటి దాక మీరు ఓపిక పట్టక తప్పదు..."

"సీతాదేవి భుజం చుట్టూ చేయివేసి.... అపురూపంగా పొదువుకుని అడుగు ముందుకేశాడు రామభద్రుడు."

"తామేమిటో... తన ఉనికేమిటో తెలియకుండా... అజ్ఞానంతో శ్రీరాముని పొందుకోరి తామెంత అల్పులమయ్యామో... అర్థం అవగానే మునుల ముఖాలు పాలిపోయాయి. నిరంతర తపస్సంపన్నులైన... తమని అలా మోహావేశంతో ముంచిన రామభద్రుని సుందర రూపంలో... శంఖు.. చక్ర...గధాధారి అయిన విష్ణుమూర్తి కనుపించాడు... లక్ష్మి సమేతుడై..."

"మాయ తొలిగిపోగా... అందరూ భక్తితో చేతుల జోడించారు. అందుకే అన్నారు పెద్దలు

"కామాతురాణాం... నభయం! నలజ్జా! అని "

